TELTEL12233

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 20 మంగళవారం, నవంబర్ 12 2024, పేజీలు - 4 వెల : 2/-

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## రైతులను ఇబ్బంది పెట్టే వారిపై
# కఠిన చర్యలు తీసుకోండి

**- కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**
**- అధికారులను సూచించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్, నవంబర్ 11 :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి మిగతా 2లో...

## తెలంగాణ ఏమీ
# కోల్పోలేదు

**- ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి - కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు**

**ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత**






**హైదరాబాద్,నవంబర్11:** గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలోపోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామ న్నారు. నియామకాల పక్రియ త్వరగా చేప ట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరు ద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండి పడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పను లు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొంద రు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటు న్నారు. మిగతా 2లో...

## చేతకానప్పుడు హామీలు
# ఎందుకివ్వాలి

**- అడ్డగోలు నిర్ణయాలతో రైతులు ఆగం అవుతున్నారు**
**- ఏడాది పాలనలో ఏం లాభం లేదు : కేటీఆర్**



**హైదరాబాద్, నవంబర్ 11 :** ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట మిగతా 2లో...



## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

**- పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి**
**- అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా : హరీశ్‌రావు**

వివరాలు 2లో

## హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరిన కేటీఆర్

**- టెండర్లపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేయనున్న కేటీఆర్**

వివరాలు 2లో

## ఉద్రిక్తంగా ఫార్మా
# భూసేకరణ

**- కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి**

వివరాలు 2లో





## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా
# సంజీవ్ ఖన్నా ప్రమాణం

**- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**
**- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు**

**న్యూఢిల్లీ,నవంబర్11:** భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మిగతా 2లో...



## ఉల్లి మరింత
# ఘాటు

**కిలో రూ.70 నుంచి రూ.80**

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి.

## కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి
# లక్ష్యం !

వివరాలు 2లో

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో
# మైనార్టీలే కీలకం

**మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి**

**మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి**

**జాతీయ విద్యాదినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్11:** రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో...

# ఏఆర్ అడిషనల్ డీసీపీగా భాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి





**మనప్రజాప్రతినిధి// ఖమ్మం** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం సీసీఆర్బీ ఏసీపిగా భాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి ఏఆర్ అడిషనల్ డీసీపీగా సిహెచ్. కుమారస్వామి, సీసీఆర్బీ ఏసీపిగా పి.రవీందర్ రెడ్డి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# విద్యార్థులు అవగాహన కల్పించిన రాష్ట్ర డిజిపి





**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం**
ఏర్పేడు, పల్లం,పంగూరు, పాపనాయుడుపేట, కందాడు, బండారుపల్లి,జడ్పీ హై స్కూల్ నందు రాష్ట్ర డి జి పి తో జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగినది సదరు జూమ్ మీటింగ్ లో గౌరవ డి జి పి జిల్లా కలెక్టర్ గారు తిరుపతి జిల్లా ఎస్పీ విద్యార్థులు తో మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ ల గురించి సైబర్ నేరలాగురించి, డ్రగ్స్ గురించి సూచనలు సలహాలు ఇవ్వడమైనది విద్యార్థులు పై తెలిపిన అంశాలపై చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియచేసినరు సదరు కాన్ఫరెన్స్ లో సైబర్ ఎక్స్పర్ట్, సైకాలజీ డాక్టర్స్ మేధావులు వారి వారి అమూలయ్యమైన సూచనలు సలహాలు ఇవడమైనది జూమ్ మీటింగ్ నందు ఏర్పేడు తహసీల్దార్ ఎంపీడీఓ ఏర్పేడు పిఎస్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలహెడమాస్టర్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్,విద్యార్థులు పాల్గొన్నారు పై కార్యక్రమం అంతయు జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువత చెడు దారి పడకుండా సక్రమమైన మార్గంలో నడవాలని ఉద్దేశం తో పై కార్యక్రమం నిర్వహించడంమైనది..

# జాతీయ విద్యా దినోత్సవం



**సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:** సత్తుపల్లి పట్టణం - గుడిపాడు రోడ్ - మైనారిటీ స్కూల్ - సత్తుపల్లి పట్టణ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మైనారిటీ స్కూల్ లో భారత తొలి విద్యాశాఖ మంత్రి,భారత రత్నం స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కాస్మోటిక్ %డ% డైట్ చార్జెస్ పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .... అనంతరం అదే రోజు మైనారిటీ డే మరియు ఎడ్యుకేషనల్ డే సందర్బంగా స్కూల్ లో చిన్నారులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసి,ఉత్తమ ఉపాధ్యాయులు బహుమతులు అందించి, మైనారిటీ స్కూల్ లో చిన్నారులు క్రీడా ప్రతిభ కనబరిచిన వారికీ బహుమతు లు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# మన తిరుపతి ప్రెస్ క్లబ్

- జర్నలిస్టుల సంక్షేమమే మన తిరుపతి ప్రెస్ క్లబ్ ముఖ్య ధ్యేయం
- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని జర్నలిస్టులకు పిలుపు
- ప్రెస్ క్లబ్ నూతన సభ్యత్వ నమోదును జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి
- మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు తపసి మురళి రెడ్డి





**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా** తిరుపతిలోని లీలామహల్ సర్కుల వద్ద ఉన్న మన తిరుపతి ప్రెస్ క్లబ్ నందు సోమవారం వ్యవస్థాపకులు తపసి మురళి రెడ్డి అధ్యక్షతన మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేషాద్రి యాదవ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.గతంలో సభ్యత్వం తీసుకొని ప్రస్తుతం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయని వారిని గుర్తించి మన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యత్వం నుండి తొలగించడం జరిగింది.మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రస్తుతం ఉన్న కార్యవర్గంలో స్వల్ప మార్పులు చేస్తూ వర్కింగ్ జర్నలిస్టులకు నూతన గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు పది లక్షల రూపాయలు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఆరోగ్య భీమా సదుపాయం ఇవ్వాలని నిర్ణయించుకోవడం జరిగింది.మన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులపై విధి నిర్వహణలో ఎవరైనా బెదిరింపులు,దాడులకు పాల్పడితే జర్నలిస్టులకు భరోసా కలిగించే విధంగా దాడి చేసిన వ్యక్తులకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునే విధంగా పోరాడుతామని తెలియజేశారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలియజేశాను. మన తిరుపతి ప్రెస్ క్లబ్ వేదికగా యువతి, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది.జనవరిలో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. అనంతరం సభ్యత్వం పొందిన పాత్రికేయ సభ్యులు మాట్లాడుతూ మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, జర్నలిస్టుల సంక్షేమం గురించి వ్యవస్థాపకులు తపసి మురళి రెడ్డి తీసుకున్న నిర్ణయాలపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ అవకాశాన్ని ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కులగణన లో అనవసర ప్రశ్నలు తొలగించాలి

**- సిపిఐ ధనుంజయ నాయుడు సూచన**



**పాలకకీడు : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లో అనేకమైన అనవసర ప్రశ్నలు ఉన్నాయి అని వాటిని తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి సూచించారు. సోమవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో....

కులగణన లో ఆస్తుల వివరాలు పర్సనల్ డీటెయిల్స్ అడగవద్దని నేటి ముఖ్యమంత్రి నాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వ పై నిప్పులు చెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రశ్నలు కూడా చాలా చిత్రంగా ఉన్నాయని ఇంట్లో ఎన్ని కోడి పిల్లలు ఎన్ని కుక్కపిల్లలు ఉన్నాయన్న ప్రశ్నా హాస్యాస్పదంగా ఉన్నదని, కేవలం దేశ జనాభాలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు అన్న విషయాన్ని వెలికి తీసేందుకు మాత్రమే ఈ కులగణన ఉపయోగపడాలని అంతేగాని అర్థం లేని 75 ప్రశ్నలను తయారుచేసి గంటలకొద్దీ ఎన్యుమరేటర్లు ప్రజలను విసిగిస్తున్నారని, ఆయన విమర్శించారు. కొంతమంది ఫేక్ ఎన్యుమరేటర్లు గ్రామాల్లో తిరిగి ప్రజల వివరాలను తెలుసుకొని వారి ఆధార కార్డులు పాన్ కార్డులు సేకరించే ప్రమాదం ఉన్నదని అందువల్ల ప్రజలు ఎవరూ కూడా ఆధార్ కార్డు కానీ బ్యాంకు పాస్ పుస్తకాలు గాని పాన్ కార్డులు గాని ఎవరికి ఇవ్వవద్దని ఆయన సూచించారు. త్వరితగతిన కుల గణన పూర్తిచేసి స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించాలని ఆ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాల వారికి సర్పంచులుగా వార్డ్ మెంబర్గా జడ్పిటిసిలుగా పోటీ చేసే అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

# మట్టి అక్రమరవాణాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం...**ఏర్పేడు కార్మికుల మండలంలోని చిందేపల్లి గ్రామ పంచాయతీలో ని ఎస్టీ కాలనీ ఆనుకొని ఉన్న చెరువు కల్జ్ మట్టి తరలింపు వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన కార్యకర్తలు రెవిన్యూ అధికారులకు గానీ ఇరిగేషన్ అధికారులకు అలాగే పోలీస్ అధికారులుకు ఎటువంటి సమాచారం తెలియపరచకుండానే మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు గ్రామస్తుల సమాచారం మేరకు ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో ఏర్పేడు మండల రెవెన్యూ అధికారి విఆర్ఓ మునిస్వామి గారు వెళ్లి మట్టి అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులను అడ్డుకోవడం జరిగింది ఇలా ఎటువంటి సూచనలు లేకుండా మట్టిని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఇసుక మట్టి గ్రావెల్ అనే తేడా లేకుండా దోచుకున్నోడికి దోచుకున్నంత అనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు అక్రమ రవాణా ఇలానే కొనసాగితే రాబోవు ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం వాటిల్లుతుందని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు ఇలాంటివారిపై ఎమ్మెల్యే కాస్త చొరవ చూపించండి అక్రమార్కులపై కట్టిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం



**పెనుబల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 11.**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ను ప్రారంభించారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని, తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రభుత్వం అని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు,కల్లూరు చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి , వైస్ చైర్మన్ కోటేశ్వరరావు , డైరెక్టర్లు,పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# నేరాలపై అవగాహన

**మనప్రజాప్రతినిధి//తిరుపతి**, జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ క్రైమ్, డ్రగ్స్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ లపై అవగాహన సదస్సు:జిల్లా వ్యాప్తంగా 900 పాఠశాల కళాశాల నుండి సుమారు 60 వేల మంది విద్యార్థులు వర్చువల్ గా హాజరు.. తిరుపతి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహణ.వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర డిజిపి.క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ చిల్డ్రన్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై సమిష్టిగా పోరాడుదాం.ప్రతి కేసులో ఏదో ఒక మూలన సైబర్ క్రైమ్ ప్రమేయం ఉంది.నేరాలు రూపాంతరం చెంది సైబర్ క్రైమ్ విస్తృతంగా పెరుగుతున్నది.దురాశ పడకుండా దృఢంగా ఉండి సైబర్ నేరాలను అరికట్టండి.బాలికలుమహిళలు జాగ్రత్తగా శక్తివంతంగా ఉండండి.అందరం కలిసి సురక్షితమైన సమాజాన్ని సృష్టిద్దాంఅపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ కు స్పందించకండిభవిష్యత్తులో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్



స్టేషన్ ఏర్పాటు చేస్తున్నాం.పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల పై ప్రభుత్వం చాలా తీవ్రంగా ఉంది ఈ కేసులను త్వరగా పూర్తి చేయుటకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు అవుతాయిసోషల్ మీడియాలో అనవసరంగా వ్యక్తిగత సమాచారాన్ని వ్యక్తిగత ఫోటోలు వీడియోలను ఉంచకండి.గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం సాధన కోసం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటున్నది.రాష్ట్ర డిజిపి సి. హెచ్. ద్వారకా తిరుమలరావు.సైబర్ నేరాలను అరికట్టాలి అంటే అవగాహన ఒకటే పరిష్కారం: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్.సైబర్ నేరాలు అజ్ఞానం వల్ల కాదు, అవగాహన లోపం వల్ల జరుగుతాయి.
యువత యొక్క భవిష్యత్తు వారు తీసుకునే నిర్ణయాలలోనే ఉంది, సైబర్ నేరాలకు లోను కాకుండా అవగాహన కలిగి ఉండాలి.ఏదైనా సమాచారం తెలిస్తే డయల్ 112 లేదా తిరుపతి పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సప్ నెంబర్ 80999 99977 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు.,

# ఓయో హోటల్‌లో యువకుడి ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్, నవంబర్ 11** రామంతపూర్‌లోని ఓ ఓయో హోటల్‌లో యువకుడి ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది. ప్రేమికుల మధ్య జరిగిన ఘర్షణతో ప్రియుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. బాధితుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హైదరాబాద్ బేగంబజార్‌కు చెందిన ఓంకార్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి. అతను, సౌమ్య అనే యువతి ఇద్దరూ కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే వారిద్దరూ కలిసి రామంతపూర్ ప్రగతినగర్‌లో ఉన్న ర్లోని ఓయో రూమ్‌లో ఆదివారం రాత్రి అద్దెకు దిగారు. రాత్రంతా బాగానే ఉన్న ప్రేమజంట.. ఇవాళ తెల్లవారుజామున ఘర్షణకు దిగారు. విషయం ఏంటో తెలియదు కానీ గొడవ కారణంగా ప్రియుడు ఓంకార్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీంతో యువతి బాత్ రూమ్‌కి వెళ్లిన వెంటనే ఆత్మహత్యాయత్నం చేశాడు. అలికిడి విడి బయటకు వచ్చిన యువతి ఫ్యాన్‌కు ప్రియుడు ఉరేసుకుని ఉండడాన్ని చూసి భయాందోళనకు గురైంది. వెంటనే ఓయో హోటల్ సిబ్బందికి సమాచారం ఇచ్చింది. దీంతో అందరూ కలిసి యువకుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. అయితే వారిద్దరికీ ఎందుకు గొడవ వచ్చింది, ఓంకార్ ఎందుకు బలవన్మరణానికి పాల్పడ్డాడు వంటి విషయాలు తెలియరాలేదు.